



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

సోమవారం 7 జులై 2025 పేజీలు 8


రూట్స్ హెల్త్ ఫౌండేషన్

# సేవలు అమోఘం



విజయవాడ వరదల సమయంలో వీరి సేవలు అద్వితీయం 2

రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత

# వాడవాడలా

బాబు జగ్జీవన్ రామ్ జయంతి



వివరాలు 4లో

రంగుల తీరానికి

# రంగం సిద్ధం!

- కృష్ణా తీరం బెరం పార్కులో ఈ నెల 13న పెయింటింగ్ పోటీలు
- ఔత్సాహికులు పెద్దఎత్తున పాల్గొని కళా ప్రతిభను ప్రదర్శించాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో



కొత్త టూరిజం సర్క్యూట్లపై

# దృష్టిపెట్టాం

- భవానీ ద్వీపానికి పునర్వైభవం తీసుకొచ్చేందుకు కృషిచేస్తున్నాం
- పర్యాటక రంగ జీవీఏను పెంచేందుకు పుష్కల అవకాశాలు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో



# కొత్త టూరిజం సర్క్యూట్లపై దృష్టిపెట్టాం..

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జులై 06, మేజర్ న్యూస్ :** పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించి పలు పర్యాటక ప్రాజెక్టులను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని.. ఎన్‌టీఆర్ జిల్లాలోనూ పర్యాటక రంగ అభివృద్ధికి అపార అవకాశాలున్న నేపథ్యంలో కొత్త టూరిజం సర్క్యూట్లపై దృష్టి పెడుతున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఆదివారం కలెక్టర్ లక్ష్మీశ భవానీ ద్వీపాన్ని సందర్శించారు. అక్కడ పర్యాటకులకు చేసిన ఏర్పాట్లను, సెల్ఫీ పాయింట్లు, మేజ్ గార్డెన్, బోటింగ్ పాయింట్లు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధికి మంచి అవకాశాలున్నాయని.. ప్రత్యేక దార్శనిక ప్రణాళికతో పర్యాటక రంగ స్థూల విలువ (జీవీఏ)ను పెంచడంపై దృష్టిసారించినట్లు తెలిపారు. విజయవాడ అర్బన్ పరిధిలో గాంధీహిల్, డా. బీఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం, బాపూ మ్యూజియం, మొగల్రాజపురం గుహలు, అక్కన్న మాదన్న గుహలు తదితరాలు ఉన్నాయన్నారు. మైలవరం నియోజకవర్గం పరిధిలోని కొండపల్లి ఖిల్లాను దశల వారీగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జంగిల్ సఫారీ, బయోడైవర్సిటీ పార్కు, నేచర్ ట్రయల్స్ తదితరాల అభివృద్ధి ద్వారా మూలపాడు బటర్‌ఫ్లై పార్కు వద్ద 250 హెక్టార్ల ఎకో టూరిజం అభివృద్ధిని జిల్లా దార్శనిక ప్రణాళికలో పొందుపరచడం జరిగిందన్నారు. ఏపీటీడీసీ, బీఐటీసీ-భవానీ ద్వీపం అభివృద్ధితో కొత్త టూరిజం సర్క్యూట్లపైనా దృష్టిపెట్టినట్లు వివరించారు. జిల్లాలో టెంపుల్ టూరిజం అభివృద్ధికి కూడా మంచి అవకాశాలు ఉన్నాయని.. కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు నగరానికి వచ్చే లక్షలాది భక్తులు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి, మధురానుభూతులతో తిరిగివెళ్లేలా టూరిజం సర్క్యూట్లను అందుబాటులోకి తేనున్నామని.. వచ్చే దసరా ఉత్సవాల్లో



విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని తిరుపతమ్మ దేవాలయం, తిరుమలగిరి ఆలయం, వేదాద్రి, శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి ఆలయం ఉన్నాయని, అదేవిధంగా తిరువూరు నియోజకవర్గంలో నెమలి వేణుగోపాల స్వామి టెంపుల్, మారెమ్మ టెంపుల్ వంటివి ఉన్నట్లు వివరించారు. పర్యాటకులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందీలేకుండా ఆర్‌టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు నడిపేలా చొరవ చూపనున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక టూరిజం ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొచ్చి, జిల్లాను పర్యాటకులకు స్వర్గధామంగా నిలిపేందుకు గౌరవ విజయవాడ ఎంపీ, గౌరవ శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, టీమ్ ఎన్‌టీఆర్ భాగస్వామ్యంతో కార్యాచరణ దిశగా అడుగులేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. కలెక్టర్ వెంట విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



# తల్లికి వందనం పథకంతో విద్యార్థుల కుటుంబాల్లో ఆనందం

**నందిగామ, జులై 6, మేజర్ న్యూస్:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు 5.వ రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నందిగామనియోజకవర్గం నందిగామమండలం కేతవీరునిపాడు గ్రామం లో స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య సూచన మేరకు సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఇంటింటినీ సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకుని వారి అభిప్రాయాలను సేకరించి సంవత్సర కాలంలో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల గురించి స్థానిక ప్రజలకు నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన వివరించారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, రాష్ట్ర బీసీ నాయకురాలు ఎలగాల నూకానమ్మ, యూనిట్ ఇంచార్జ్ గరిమెడి సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు నెలకుదుటి రామారావు , విజయ డైరీ డైరెక్టర్ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నెలకుదిటి నాగేశ్వరరావు, బూత్ కన్వీనర్స్ నెలకుదుటి మస్తాన్రావు, దోసపాటి అశోక్, జమ్ముల చలపతి , శ్రీనివాసరావు,కోలగాని ప్రసాదు, కిషోర్, జ్ఞనయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూట్స్ హెల్త్ ఫౌండేషన్ సేవలు అమోఘం




**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** సేవా దృక్పథంతో గత 12 సంవత్సరాలుగా పేదలకు, క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకు సేవలు అందిస్తున్న రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ఎంతో మందికి ఆదర్శనీయమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ ల మంత్రి ఎస్. సవిత తెలిపారు. మొఘల్ రాజ్‌పురంలోని పీబీ సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారం రూట్స్ హెల్త్ ఫౌండేషన్ వారు డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా రూట్స్ హెల్త్ సర్వీస్ అవార్డ్స్-2025 సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. గత 12 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో అత్యుత్తమ సేవలు అందించిన 82 మంది డాక్టర్స్ ను గౌరవించి సన్మానించటం మంచి పరిణామమన్నారు. ఈ స్ఫూర్తితో వీళ్లు మరింతగా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. విజయవాడ వరదల సమయంలో కూడా వారి సేవలను నేను ప్రత్యక్షంగా చూశానన్నారు. రాబోయే రోజుల్లో రూట్స్ ఫౌండేషన్ వారు విద్యార్థులకు మరింతగా తమ వైద్య సేవలు అందించాలన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా వైద్య రంగానికి ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా రూ. 20,000 కోట్లను బడ్జెట్ లో కేటాయించారన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. అంతేకాకుండా రాష్ట్రాన్ని హరితాంధ్ర గా మార్చేందుకు కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేశారన్నారు. ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడేలా యోగాంధ్ర-2025ను గిన్నిస్ వరల్డ్ రికార్డులో నమోదు అయ్యేలా చేశారన్నారు. రాష్ట్రంలో ఆర్గానిక్ ఫుడ్‌ను ప్రోత్సహించేలా కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం మంచి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. రాయలసీమలో కూడా ఇలాంటి వైద్య సేవలు అందించే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు.విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దే రామ్మోహన్ రావు మాట్లాడుతూ వైద్య రంగంలో రూట్స్ ఫౌండేషన్ సేవలు



అద్వితీయమన్నారు. ఎంతో మంది వైద్య ప్రముఖులకు వారు సమాజానికి అందించిన సేవలకు గుర్తింపుగా వైద్య అవార్డులు అందించటం మంచి పరిణామమన్నారు. నా వంతుగా ఇలాంటి మంచి కార్యక్రమాలకు ఆర్థికంగా సాయం అందిస్తానన్నారు.క్యాన్సర్ తో బాధపడుతున్న 12 ఏళ్ల భక్త సింగ్ అనే బాలుడుకు రూట్స్ హెల్త్ ఫౌండేషన్ రూ. 10,000 ఆర్థిక సాయాన్ని అందించారు. వైద్య వృత్తిలో నిష్ణాతులైన డాక్టర్స్ కు రూట్స్ హెల్త్ సర్వీస్ అవార్డు-2025 ను అందించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఎన్జీవో అధ్యక్షులు ఏ. విద్యా సాగర్, హీరో సుమన్, రూట్స్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పోలవరపు విజయ భాస్కర్, డాక్టర్ రమణ మూర్తి, డాక్టర్ సమరం, డాక్టర్ ఎన్ మరళీకృష్ణ, సిద్దార్ధ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఏవై రావు, ఫిలిమ్ ఛాంబర్ చైర్మన్ శ్రీనివాస రాజు, తదితరలు, వైద్య విద్యార్థులు, తదితరలు పాల్గొన్నారు.

# రంగుల తీరానికి రంగం సిద్ధం.!



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జులై 06, మేజర్ న్యూస్ :** కృష్ణాతీరంలో కళాత్మక సౌందర్యంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలతో పాటు సామాజిక భాగస్వామ్యం కీలకమైన అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంపొందించి ప్రోత్సహించేందుకు, పర్యాటకులకు కొత్త అనుభూతులను పంచే లక్ష్యంతో ఈ నెల 13న హరిత బెరం పార్కులో ఫ్లోర్ పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఆదివారం కలెక్టర్ లక్ష్మీశ హరిత బెరం పార్కులో జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొని అధికారులు, ఔత్సాహికులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. అనంతరం పెయింటింగ్ పోటీలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ ఆదివారం ఉదయం 6.30 గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047, పీ4 (ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం) విధానం, సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్, స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, సేవ్



వాటర్, రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్, హరితాంధ్ర అంశాలపై పోటీలు ఉంటాయన్నారు. తమ కళాప్రతిభకు పదునుపెట్టి ప్రజలను జాగృతం చేసేలా పెయింటింగ్ వేసి, తీరానికి కొత్త శోభను తీసుకురావాలన్నారు. ఈ పోటీల్లో ఔత్సాహికులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు అవార్డులతో సత్కరించడం జరుగుతుందన్నారు. చిన్నారులకు డ్రాయింగ్ పోటీలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పోటీలకు సంబంధించిన వివరాలకు 7075196840 నంబరులో సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**మన దేహం కోసం.. మన కోసమే నిత్య యోగా:**

యోగా అనేది ఎవరి కోసమో కాదని.. మన దేహం కోసం, మన కోసమేనని.. మనం ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలంటే నిత్య జీవితంలో ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగాకు కేటాయించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనైనా చేయగలం.. అదే లేనప్పుడు ఒక్క అడుగూ ముందుకు పడదు.. అందుకే బద్ధకానికి బందీ కాకుండా ఒక్క క్షణం



ఆలోచించి, యోగాకు చేరువకావాలని సూచించారు. ఉదయాన్నే ఓ ముప్పావుగంట సమయాన్ని యోగాకు కేటాయించడం ద్వారా ఆ రోజు మనం చేసే ప్రతిపనినీ ఏకాగ్రతతో బాగా చేయగలుగుతామని.. తద్వారా మంచి ఫలితాలు కూడా సొంతమవుతాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, జిల్లా ఆయుష్ అధికారి డా. రత్న ప్రియదర్శిని, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో తరుణ్ కాకాని, ఏపీటీడీసీ డివిజనల్ మేనేజర్ పి.కృష్ణచైతన్య, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.



# శ్రీను హోటల్ దగ్గర పెను ప్రమాదం

## ట్రాక్టర్ ను ఢీ కొట్టిన లారీ...

## ఒకరు మృతి ఇద్దరికీ తీవ్ర గాయాలు

## డ్రైవర్ కి దేహశుద్ధి గ్రామస్తులు







**వత్సవాయి, జూలై 6, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వైరా, చిల్లకల్లు రోడ్డులో శ్రీను హోటల్ దగ్గర పెను ప్రమాదం జరిగింది. నిత్యం రద్దీగా ఉండే ఆ రహదారిలో ఆర్ అండ్ బి రోడ్ ని కొందరు స్వార్థానికి ఆక్రమించుకొని రహదారిని ఇరుకుగా చేయడం వల్ల పలు సార్లు ప్రమాదాలు సంభవించాయి. ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవరించడంలో ఆంతర్యమేమిటో ఆ అధికారులకే తెలియాలి అని ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. రోడ్డుకు ఇరువైపులా కనీసం 20 అడుగుల మార్జిన్ ఉన్న దానిని పూర్తిగా వ్యాపారస్తులు ఆక్రమించి గదులు కట్టిన ఆర్ అండ్ బి అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో అని ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డుపై వ్యాపారాలు చేసుకుంటున్న వ్యాపారస్తుల నుండి భారీగా ఆర్ అండ్ బి అధికారులకు మామూళ్ళు అందుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. శ్రీను హోటల్ నిత్యం రద్దీగా ఉండటం వల్ల వాహన దారులు రోడ్డు మీదే బైక్ లు,కార్లు,భారీ వాహనాలు నిలిపి అక్కడ టిఫిన్,భోజనం చేయడం వల్ల మార్జిన్ లేక పలు సార్లు ప్రమాదాలు జరగడం, ఆ హోటల్ ఆర్ అండ్ బి స్థలం ఉండటం దానిని ఏ ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ఎన్నో సార్లు ప్రమాదాలు జరిగాయి అని ప్రజలు చెప్పుకుంటున్నారు.అదే తరహాలో ఆదివారం ఆ హోటల్ దగ్గర నిలిపి ఉన్న ట్రాక్టర్ ను వెనుకగా వచ్చిన లారీ ఢీ కొనడం వల్ల హోటల్ దగ్గర పెను ప్రమాదం జరిగితాళ్లూరి వెంకటేష్ (40) అక్కడికక్కడే మృతిచెందగా, పెనుగొండ బాలు ( 40), రాయల రాంబాబు(35)కు తీవ్ర గాయాలు కావడంతో జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను విజయవాడ తరలిస్తున్నట్లు సమాచారం.క్షతగాత్రులు వత్సవాయి గ్రామానికి చెందిన వారు కాగా లారీ, లారీ ఓనర్ గుంటూరు వాసిగా తెలియ వచ్చినది.ఆగ్రహించిన గ్రామస్తులు డ్రైవర్ ను చితకబాది పోలీసులకు అప్పగించడం జరిగింది.డ్రైవర్ ని అదుపు లోకి తీసుకొని స్థానిక ఎస్ఐ పి ఉమామహేశ్వరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## ఆంజనేయ స్వామికి వెండి హారతి బహుకరించిన భక్తురాలు



**పామర్రు జులై 6 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని ఉండ్రపూడి - పోలవరం అడ్డరోడ్డు వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో విజయవాడకు చెందిన దాత వెండి నక్షత్ర హారతిని స్వామివారికి బహుకరించారు. విజయవాడకు చెందిన ఉప్పలపాటి ఉమాదేవి అనే భక్తురాలు లక్ష రూపాయలకు పైగా విలువగల 865 గ్రాముల వెండితో తయారుచేసిన నక్షత్ర హారతిని ఆలయ కార్యనిర్వహణాధికారి పి.వి.ఎన్.వి. ప్రసాదరావుకు అందించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి ప్రసాదరావు ఆమెతో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయించి, ఆమెను శాలువాతో సత్కరించారు. అనంతరం అర్చకులు ఆమెకు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో మట్టా వెంకటేశ్వరరావు, తాడిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## గంగానమ్మ ఆలయానికి ఉయ్యాల బహుకరించిన దాతలు

**పామర్రు జులై 6 మేజర్ న్యూస్ :** పామర్ టౌన్ లో గల శ్రీ గంగానమ్మ తల్లి ఆలయానికి దాతలు ఆదివారం ఉయ్యాలను బహుకరించారు. అమ్మవారి నిత్య సేవకులు, స్థానిక మార్కెట్ యార్డ్ హమాలీ ముప్పిరి శెట్టి ఉమామహేశ్వరరావు - రాజ్యలక్ష్మి దంపతులు 18 వేల రూపాయల విలువ గల ఉయ్యాలను అందజేశారు. అలాగే అమ్మవారికి నూతన వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఘణాచార్యులు 108 బిందెలతో ఉదకాభిషేకం, ప్రత్యేక అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉయ్యాల దాత ఉమామహేశ్వరావు తండ్రి వెంకటేశ్వరరావు ప్రసాదాలను అందజేశారు.

## ప్రకటన

మా క్లయింట్ కొడాలి జయేష్ రాయుడు గారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారము యావత్ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా తమకు వారసత్వంగా సంక్రమించిన ఈ క్రింది దిగువ షెడ్యూల్ ఆస్తులకు సంబంధించి జాయింట్ హక్కును కలిగి ఉన్నారు. ఆయన వాటా ఆస్తులపై ఎవ్వరికి హక్కు లేదని స్పష్టంగా తెలుపడమైనది. మాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం, జీవిల్ నంబరు 330 /2025 గన్నవరం కోర్ట్ నందు ఈ దావా నంబరు పెండింగ్ లో కలదు దాని ప్రకారం నమోదు చేయబడిన ఈ క్రింది షెడ్యూల్ కు సంబందించిన పూర్వర్జిత ఆస్తులను కొందరు ఇతర వ్యక్తులు, మరియు వారి తల్లిదండ్రులుతో సహా, వారి అనుమతి లేకుండా వారి వాటాను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. అటువంటి ఏవైనా అక్రమ చర్యలకు పాల్పడితే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి మా క్లయింట్ అయిన కొడాలి జయేష్ రాయుడు గారి పూర్తి హక్కులు మరియు మా క్లయింట్ హక్కులను బాధించనేరవు.

కాబట్టి, సదరు ఆస్తుల విషయంలో ఎవరైనా కొడాలి జయేష్ రాయుడు గారి అనుమతి లేకుండా వారి వాటాలను ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిని అమ్మకాలు, కొనుగోలు జరిపే ప్రయత్నం చేస్తే, లేదా వారి వాటా హక్కులను దుర్వినియోగం చేయడానికి యత్నిస్తే, వారు చట్టపరమైన చర్యలకు లోనవుతారు. దావా హక్కులకు, నా క్లయింట్ హక్కులను బాధింపనేరవు. ఈ ప్రకటన ద్వారా ప్రజలకు విజ్ఞప్తి తెలియజేయబడింది. ఎవరేనా నేటినుండి, ఈ ప్రకటనకు విరుద్ధంగా వ్యవహరిస్తే తగిన చట్టపరమైన చర్యలుకు భాధ్యులు.

**షెడ్యూల్ వివరాలు**

**అంశం సంఖ్య 1:** కృష్ణా జిల్లా, వుంగుటూరు మండలం, విజయవాడ ఈస్ట్, గన్నవరం ఉప-రెవెన్యూ ప్రాంతం, అత్కూరు గ్రామపంచాయితీ మరియు గ్రామ ఖాతాలలోని ఆర్.ఎస్.నంబర్ 2/2, వార్డు-2లో ఉన్న మొత్తం పొలంపై ఎకరా 0-35 సెంట్లు లేదా 1694 చదరపు గజాలలో, దక్షిణ భాగంలో 702 చదరపు గజాలు మరియు రోడ్డుకు 315 చదరపు గజాలు మినహాయించిన తర్వాత మిగిలిన 387 చదరపు గజాలు లేదా 303.58 చదరపు మీటర్ల స్థలంలో ఏసిసి షీట్ షెడ్ ఉన్నది, దీనికి దగ్గర ఉన్న **సరిహద్దులు ఇవే:**

- తూర్పు : కొడాలి ప్రసాద్ గారి భూమి
- దక్షిణం : బొల్ల శాంతాదేవి గారు జెనెక్స్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అమ్మిన భూమి
- పడమర : జాతీయ రహదారి
- ఉత్తరం : కొడాలి సుధాకర్ గారి భూమి

పై సరిహద్దుల్లో 387 చదరపు గజాల స్థలం మరియు ఏసిసి షీట్ షెడ్ ఉన్నది.

**అంశం సంఖ్య 2:** కృష్ణాజిల్లా, వుంగుటూరు మండలం, విజయవాడ ఈస్ట్, గన్నవరం ఉప-రెవెన్యూ ప్రాంతం, అత్కూరు గ్రామపంచాయితీ మరియు గ్రామ ఖాతాలలోని ఆర్.ఎస్.నంబర్ 2/2, వార్డ్-2లో, మొత్తం 0-35 సెంట్లలో, మధ్యభాగంలో 145.2 చదరపు గజాలు లేదా 121.968 చదరపు మీటర్ల ఖాళీ స్థలం ఉంది. **దీని సరిహద్దులు:**

- తూర్పు : కొడాలి ప్రసాద్ మరియు కొడాలి జయదేవ్ గారి భూములు
- దక్షిణం : బొల్ల శాంతాదేవి గారు జెనెక్స్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అమ్మిన భూమి
- పడమర : జాతీయ రహదారి
- ఉత్తరం : కొడాలి రామప్రసాద్ గారి భూమి

పై సరిహద్దుల్లో 145.2 చదరపు గజాల ఖాళీ స్థలం ఉంది.

**అంశం సంఖ్య 3:** కృష్ణాజిల్లా, వుంగుటూరు మండలం, విజయవాడ ఈస్ట్, గన్నవరం ఉప-రెవెన్యూ ప్రాంతం, అత్కూరు గ్రామపంచాయితీ మరియు గ్రామ ఖాతాలలోని ఆర్.ఎస్.నంబర్ 2/2, వార్డ్-2లో, మొత్తం 0-35 సెంట్లలో, మధ్యభాగంలో 423.5 చదరపు గజాలు లేదా 355.740 చదరపు మీటర్ల ఖాళీ స్థలం ఉంది. **దీని సరిహద్దులు:**

- తూర్పు : కొడాలి ప్రసాద్ మరియు కొడాలి జయదేవ్ గారి భూములు
- దక్షిణం : కొడాలి సుధాకర్ గారి భూమి
- పడమర : జాతీయ రహదారి
- ఉత్తరం : కొల్లి శ్రీలక్ష్మి గారి భూమి

పై సరిహద్దుల్లో 423.5 చదరపు గజాల ఖాళీ స్థలం ఉంది.

**అంశం సంఖ్య 4: (ఏ) షెడ్యూల్:** కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్, గన్నవరం ఉపజిల్లా, అత్కూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాల్లో, ఆర్.ఎస్.నెం. 563/2జెలో 3 ఎకరాలు 88 సెంట్ల మొత్త స్థలంలో నుండి 0.97 సెంట్లు లేదా 0.391 హెక్టార్లు ఖాళీ భూమి, **ఇది క్రింద పేర్కొన్న సరిహద్దులతో ఉంది:**

- తూర్పు : రైల్వే ట్రాక్
- దక్షిణం : కొడాలి సుధాకర్ మరియు గోర్జి జాజా రావు భూమి
- పడమట : షెడ్యూల్ (బి) లో పేర్కొన్న భూమి
- ఉత్తరం : కొడాలి నాగరత్నమ్మ భూమి

పై సరిహద్దుల మధ్యలో, 0.97 సెంట్ల స్థలం ఉంది.

**(బి) షెడ్యూల్:** కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్, గన్నవరం ఉపజిల్లా, అత్కూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాల్లో, ఆర్.ఎస్.నెం. 563/2జెలో 3 ఎకరాలు 88 సెంట్ల మొత్త స్థలంలో నుండి 0.97 సెంట్లు లేదా 0.391 హెక్టార్లు ఖాళీ భూమి, ఇది క్రింద పేర్కొన్న **సరిహద్దులతో ఉంది:**

- తూర్పు : షెడ్యూల్ (ఏ) లో పేర్కొన్న భూమి
- దక్షిణం : గోర్జి జాజా రావు భూమి
- పడమట : షెడ్యూల్ (సి)లో పేర్కొన్న భూమి
- ఉత్తరం : కొడాలి నాగరత్నమ్మ భూమి

పై సరిహద్దుల మధ్యలో, 0.97 సెంట్ల స్థలం ఉంది.

**(సి) షెడ్యూల్:** కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్, గన్నవరం ఉపజిల్లా, అత్కూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాల్లో, ఆర్.ఎస్.నెం. 563/2జెలో 3 ఎకరాలు 88 సెంట్ల మొత్త స్థలంలో నుండి 0.97 సెంట్లు లేదా 0.391 హెక్టార్లు ఖాళీ భూమి, ఇది క్రింద పేర్కొన్న **సరిహద్దులతో ఉంది:**

- తూర్పు : షెడ్యూల్ (బి) లో పేర్కొన్న భూమి
- దక్షిణం : గోర్జి జాజా రావు భూమి
- పడమట : కొల్లి శ్రీ లక్ష్మి భూమి
- ఉత్తరం : కొడాలి నాగరత్నమ్మ భూమి

పై సరిహద్దుల మధ్యలో, 0.97 సెంట్ల స్థలం ఉంది.

ఇట్లు,
**టి.డి.కె. మహాలక్ష్మి**
(న్యాయవాది)

# అవనిగడ్డలో ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ వర్ధంతి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని,బాబు జగజీవన్ రామ్ 114వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు బాబూ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన జగజ్జివన్ రామ్ స్వయంకృషితో పేదరికాన్ని అధికమించి, రాజకీయాల్లో ప్రవేశించి, కేంద్రమంత్రి వర్గంలో 1946 నుండి 1980 మధ్యకాలంలో అనేక కీలక పదవులు సమర్ధవంతంగా నిర్వహించారన్నారు.. దేశానికి ఎనలేని సేవలందించారని, ఆయన నిర్వహించిన ప్రత్యేక శాఖలు రాజ్యాంగబద్ధంగా దళిత వర్గాలకు కల్పించిన రిజర్వేషన్ సౌకర్యాలని అమలుపరిచి వారి అభివృద్ధికి దోహదపడ్డాయి అన్నారు. కార్మిక శాఖ మంత్రిగా కార్మిక వర్గాలకు ఎనిమిది గంటల పని దినాన్ని అమలుపరిచి వారి హక్కుల పరిరక్షణకు కృషి చేశారన్నారు. 1971లో రక్షణ శాఖ మంత్రిగా ఆయన ఆధ్వర్యంలో పాకిస్తాన్ పై జరిగిన యుద్ధంలో భారతదేశం ఘనవిజయం సాధించింది అన్నారు.బాబు జగజ్జివన్ రామ్ భారతదేశంలో దళితులకు ఆరాధ్య దైవంగా పూజిస్తారని,రాజకీయాల లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని, ప్రధాని అభ్యర్థి వరకు పోటీపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, కర్ర సుధాకర్, బండే రాఘవ, పర్చూరు దుర్గాప్రసాద్, మాసవరపు ఆదినారాయణ, ఘంటసాల రాజమోహన్రావు, మండలి రామ్మోహన్రావు, షేక్ బాబావాలి, చెన్ను గాంధీ, కొండవీటి గోవిందు, కంచర్ల ఆనంద్, నాగిడి రాంబాబు, కైతేపల్లి రాజేశ్వరరావు, తాడింకి పోతురాజు, గ్యాలం శ్రీను,మైలాహరిబాబు, మొగల్ మొరాద్ బేగ్, మునిపల్లి రవి, కొల్లూరి రాజశేఖర్, గుంటూరు నాగరాజు, జటావత్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబూ జగజీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. నియోజకవర్గ పార్టీ ఇంచార్జి శ్రీరామమూర్తి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి శ్రీమన్నారాయణ, గౌస్ తదితరులు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి భారతదేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.



## నందిగామ వైసీపీ ఆధ్వర్యంలో ..

**నందిగామ, జులై 6, మేజర్ న్యూస్ :** పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు పార్టీ నాయకులతో కలిసి పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి, గాంధీ సెంటర్లోని బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రావు మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అనగారినవర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహానీడని, స్వతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా రాజకీయ నాయకుడిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. భారత పార్లమెంట్లో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో మనమందరం అభివృద్ధి చెందాలని కోరారు. ఆయన ఆశయాలు కు అనుగునంగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు.

## పామర్రులోని చాట్లవాని పురంలో...



**పామర్రు జులై 6 మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 39వ వర్ధంతి వేడుకలను పామర్రులోని చాట్లవాని పురంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడంతో పాటు దళిత బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేనపార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, చాట్ల రమేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పమిడిముక్కల మండలంలో..



**పమిడిముక్కల జూలై 6 మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆదేశాల మేరకు ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. మండల కేంద్రమైన పమిడిముక్కల లోని దళితవాడలో, కపిలేశ్వరపురం గ్రామంలోని దళితవాడలో గల బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షులు యలమంచిలి గణేష్ బాబు, ఉపాధ్యక్షులు పాతూరి చంద్రపాల్, ముళ్ళపూడి నాగార్జున, ప్రధాన కార్యదర్శి గొర్కిపూడి బుజ్జి, మండల వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఎంపీటీసీ సభ్యులు గుర్విందపల్లి వంశీ, నాయకులు అక్కినేని సతీష్, కొణతం శివరామకృష్ణ, మర్రి బాబురావు, బుల్లా శేఖర్, కొక్కిలిగడ్డ ఆనంద్, బండ్రపల్లి నాగరాజు, నల్లజర్ల సీతారామయ్య, మట్టా మహేష్, గుర్విందపల్లి పిలోమాన్, గుర్విందపల్లి ప్రభాకరరావు, గుర్విందపల్లి నిరీక్షణరావు తదితరులు పాల్గొని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## పామర్రు వైసీపీ కార్యాలయంలో..

**పామర్రు జులై 6 మేజర్ న్యూస్:** సంఘసంస్కర్త, స్వతంత్రసమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగజ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని పామర్రులోని నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగజ్జీవనరామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని జగజ్జీవనరామ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పామర్రు మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు తాడిశెట్టి శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జగజ్జీవనరామ్ కు నివాళులర్పించారు.

## మల్కపట్నంలో..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం మచిలీపట్నం మల్కపట్నంలో సమతా దివాస్ భారత మాజీ ఉప ప్రధాని డా.బాబూ జగ్గీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన యం ఆర్ పి ఎస్ నాయకులు, పలువురు వక్తలు మాట్లాడుతూ డా.బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనయాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ యం పీ డి ఓ పెనుముత్స మధు సుధనరావు, యం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు గంద్రపు శీనయ్య, రిటైర్డ్ బ్యాంకు ఆఫీసర్ కొడాలి అజయ్ కుమార్, కొడాలి యోహాను, కొల్లూరి లలిత్ రాజు, కొడమంచి చంద్ర శేఖర్, చుండూరు (పోస్టల్) దేవపాల్, గురివిందపల్లి విజయ్ బాబు, నాయకులు మట్టా జయ ప్రకాష్, యం యస్ పి నాయకులు బండారు సోమేశ్వర రావు,బండారు రాజేష్, బేతపూడి రవి, బండారు వెంకటేశ్వర రావు, గంద్రపు జీవన్, బండ్లపల్లి బాబీ, ముప్పిడి కోటేశ్వర రావు, మరియ కుమార్ మాదిగ, యం ఆర్ పి ఎస్, యం ఈ ఎఫ్, యం ఎస్ పి, నాయకులు పాల్గొన్నారు.

## నందిగామ ఎమ్మెల్యే కార్యాలయంలో..



**నందిగామ, జులై 6, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమినేతలు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం పోరాడారని తెలిపారు. వారి హక్కుల కోసం ఆయన జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో
## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం భారతీయ జనసంఘ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా కృష్ణాజిల్లా బిజెపి ఆధ్వర్యంలో మచిలీపట్నం కార్యాలయంలో వారికి ఘన నివాళులర్పించి వారి జీవిత చరిత్రను గురించి వక్తలు కొనియాడారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ నెహ్రూ క్యాబినెట్లో పరిశ్రమల శాఖ మంత్రిగా పని చేశారు, అప్పట్లో కాంగ్రెస్ ఒంటి ఎద్దు పోగడను ఎదిరించి కాంగ్రెస్ నుండి బయటకు వచ్చి ఆర్ఎస్ఎస్ పెద్దలతో సంప్రదించి దేశ రక్షణకై,జన సంగ్ పార్టీని స్థాపించి కాశ్మీర్ లో 370 రద్దు చేయాలని ఒకే దేశంలో రెండుజెండాలు రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు ఉండకూడదని, ఎదిరించి పోరాడిన మహనీయుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావు జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల రాము జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు,నాగలింగం అయోధ్య రాము జిల్లా ఉపాధ్యక్షులు తోట రంగనాథ్ మండల అధ్యక్షులు మాదిరెడ్డి సతీష్ కంచర్లపల్లి వెంకట రామారావు చలమల శెట్టి రామకృష్ణ ధూళిపాల శ్రీరామచంద్రమూర్తి, వేములపల్లి వెంకటరమణ, సలాది రామకృష్ణ, గురూజీ వెన్న దుర్గ గొర్ల రాంబాబు వెన్న పని ప్రసాద్ తదితరులు ఘన నివాళులర్పించారు.

# చాట్లవానిపురంలో ఇంటింటికి తిరిగిన ఎమ్మెల్యే కుమార్ రాజా





## సంక్షేమ అభివృద్ధి పథకాలు వివరిస్తూనే సమస్యల గూర్చి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే......

## ప్రభుత్వం తమకు అందిస్తున్న వాటిపై ఎమ్మెల్యేతో ఆనందాన్ని పంచుకున్న విద్యార్థులు

**పామర్రు జులై 6 మేజర్ న్యూస్ :** సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదివారం మండల కేంద్రమైన పామర్రులోని చాట్లవానిపురం, మసీదు సెంటర్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు గూర్చి వివరించారు. చాట్లవానిపురంలో కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో మొదటి సంవత్సరంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పనితీరు ప్రజలకు వివరించారు. ఆదివారం కావడంతో కొందరు స్కూలు విద్యార్థినీవిద్యార్థులు ఎమ్మెల్యే దగ్గరికి వచ్చి తల్లికి వందనం డబ్బులు మా తల్లుల ఖాతాలో వేశారని చాలా ఆనందంగా ఉందని తెలిపారు. స్కూలు యూనిఫామ్ ఈ సంవత్సరం చాలా బాగుందని, బ్యాగులు కూడా మంచి క్వాలిటీతో ఉన్నాయని ఆయనకు తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం పెడుతున్నారని, ఇదివరకైతే తాము ఇంటి వద్ద భోజనం చేసేవారిమని, ఇప్పుడు స్కూలులోనే భోజనం చేస్తున్నామని ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో ఎమ్మెల్యే కుమార్ రాజా సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలతో బాగా చదువుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. అలాగే ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు వారి సమస్యలను కూడా కుమార్ రాజా స్వయంగా అడిగి తెలుసుకుంటూ పర్యటన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, పరసా సుబ్రహ్మణ్యం, ఆరుమళ్ళ అనిత రెడ్డి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం కోనేరు సెంటర్లో ముస్లిం సోదరులు మొహరం నెలలో ఇమాం హుస్సేన్ అమరులైన సందర్భముగా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. స్ఫూర్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎన్ ఫణి కుమార్ మాట్లాడుతూ రక్త దానం చేసిన ప్రతి రక్తపు బొట్టు ఒక ప్రాణాన్ని కాపాడగలదని. ఒక ప్రాణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత దయచేసి అందరూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో 20 మందికి పైగా రక్తదానం చేయడం జరిగినది. స్ఫూర్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎన్ ఫణి కుమార్, టీ నరేష్, వైస్ ప్రెసిడెంట్ ఐ.సుధాకర్, ట్రెజరర్ కె మణి బాబుతదతరులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు తరఫున రక్తదానం చేసిన వారందరికీ స్ఫూర్తి ఫౌండేషన్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

# పెద్ద మసీద్ లో మొహరం పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు





**నందిగామ, జులై 6, మేజర్ న్యూస్:** పట్టణం లోని జామియా మస్జిద్ (పెద్ద మస్జిద్)లో 'మొహర్రం' నెల 1 వ తారీఖు నుంచి 10 వ తారీఖు వరకు అత్యంత భక్తి శ్రద్ధాలతో అంతిమ దైవ ప్రవక్త 'ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహీ వసల్లం' వారి మనవడు, వారి కుటుంబీకులు వారి శ్రేయేభిలాషులు మొత్తం 72 మంది దైవ ధర్మం,సత్య ధర్మం, ఇస్లామ్ ధర్మం పరిరక్షణ కోసం దుర్మార్గులైన యజీద్ కి చెందిన 22000 మంది సైన్యం మీద సత్యం ధర్మం పరిరక్షణ కోసం,ఇస్లాం ధర్మపరిరక్షణ కోసం కర్బల మైదానంలో 10 రోజులపాటు జరిగిన చారిత్రక యుద్ధం లో తమ ప్రాణాలను త్యాగం చేసిన అమర వీర చరిత్రకు సంబందించిన చారిత్రక విషయాలను మత గురువు సాదిక్ అష్మల్ బోధించారు.ఆదివారం "షహదత్" సందర్భంగా ఉదయం 10 గంటల నుంచి 'ఇమాం హుస్సేన్' యొక్క త్యాగ నిరీతిని, వీరోచిత పోరాట పరాక్రమాలను కొనియాడుతూ, స్మరించు కుంటు కర్బల మైదానంలో జరిగిన వీరోచిత యుద్ధ చరిత్రను బోధించిన అనంతరం ఫాతెహా ఖాని జరిపి ప్రపంచ శ్యాంతి కోసం, విశ్వ మానవాళి సుఖ సంతోషాలకోసం, ఆయురారోగ్యాల కోసం,అష్టైశ్వర్యాల కోసం,పరమత సహనం కోసం,ఇహ,పరలోకాల సాఫల్యం కోసం చనిపోయిన పెద్దలకు స్వర్గం ప్రాప్తి కలగాలని ప్రత్యేక దువా చేయటం జరిగింది.తదనంతరం "షర్బత్" పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దమస్జిద్ ముత్తవలి మహమ్మద్ ఖాజా మొహిద్దిన్, మత గురువులు జహంగీర్ ఆలం రజ్వీ,ప్రభుత్వ ఖాజీ ఖలీల్ అహ్మద్ రజ్వీ, తౌసిప్ రజా, సీటిఓ బాబు పెద్దఎత్తున ముస్లింపెద్దలు,ముస్లిం లు పాల్గొన్నారు.

## గీతా మందిరంలో వైభవంగా సత్యదేవుని వ్రతాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక గీతా మందిరంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు సత్యదేవుని వ్రతాలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఆగమ పండితులు ఆనంద కుమార్ ఆధ్వర్యంలో సత్యదేవుని వ్రతాలు నిర్వహించగా సుమారు 40 మంది దంపతులు పాల్గొని సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు చేసుకున్నారు. ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు అన్నపూర్ణ దంపతులు వ్రతాలు చేసుకునే భక్తులకు ఉచితంగా పూజా సామాగ్రి అందించారు. వ్రత ప్రాముఖ్యతను కథలు రూపంలో భక్తులకు వివరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించగా ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసు ఏర్పాట్లును పర్యవేక్షించారు.

## వైభవంగా మహా శాంతి అభిషేకం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా మూడవ రోజు అయిన ఆదివారం స్వామివారికి మహా శాంతి అభిషేకం జరిగింది. ఆగమ పండితులు రొంపిచర్ల బట్టార్ శత్రుఘ్నాచార్యులు ఆధ్వర్యంలో నిత్య హోమం, కుంభ పవిత్రారాధన, శాంతి హోమం, పవిత్ర సమర్పణ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని చందనంతో అలంకరించిన దేవతా మూర్తులు విశేషంగా ఆకర్షించారు. ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు ఏర్పాటును పరివేక్షించగా అర్చక స్వాములు దీవి అపరాచార్యులు, బాలకృష్ణా చార్యులు, వేణుగోపాలచార్యులు, దీవి రఘు అనంత రామాచార్యులు నీరాజనం,మంత్రపుష్పాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## హైవే పై వేగ నియంత్రణకు చర్యలు




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** హైవేలపై అతివేగం వలన జరుగుతున్న ప్రమాదాల నివారణకు అవనిగడ్డ పోలీసులు చర్యలు చేపట్టారు. ఆదివారం మండల పరిధిలోని పులిగడ్డ హైవేపై అతివేగం వలన జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు డ్రమ్ములను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అవనిగడ్డ సిఐ యువకుమార్ మాట్లాడుతూ వాహనదారులు ఖచ్చితంగా వేగ నియంత్రణ పాటించాలని స్పష్టం చేశారు.. శనివారం అవనిగడ్డ మండలంలో మోపిదేవి మలుపు, పెనుమూడి వారధి వైపు వేగ నియంత్రణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రమ్ములు ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిపై లారీలు, కంటైనర్లు, కార్లు, ద్విచక్ర వాహనాలు మితిమీరిన వేగంతో వెళ్లకుండా ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు వేగ నియంత్రణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేదాద్రి ఎత్తిపోతలలో శ్రమిస్తున్న టీడీపీ శ్రేణులు



**విజయవాడ, జూలై 6,మేజర్ న్యూస్:** వేదాద్రి ఎత్తిపోతల పథకం వద్ద గత 5 రోజులుగా టిడిపి శ్రేణులు శ్రమిస్తున్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పర్యటన అనంతరం క్లీనింగ్ తో పాటు కొన్ని పనులు పూర్తయ్యాయి. విద్యుత్ ఏర్పాటు సక్రమంగా నిర్వహణ లేకపోవడం వల్ల పనుల జాప్యం కలుగుతుందని రైతులు తెలిపారు. ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, డిసి చైర్మన్ రాటకొండ చంద్రం, టిడిపి శ్రేణులు మేకల సుధాకర్, ఉన్నం నరసింహారావు తదితరులు పనులను పర్యవేక్షించారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 7వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగలి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్లో నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## పోలవరం జనసేన పార్టీ తరపున ఆర్థిక సహాయం



**గూడూరు మేజర్ న్యూస్ :** పోలవరం గ్రామంలో గత పది రోజుల క్రితం దిమ్మ సెంటర్ దగ్గర ఉన్న మురాల లక్ష్మీ కుమారి ఇల్లు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వలన తాటకు కప్పు గల ఇల్లు అగ్ని ప్రమాదం జరిగి పూర్తిగా కాలి పోయింది. ఆదివారం పోలవరం జనసేన పార్టీ తరపున రూ.10,000 లు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పోలవరం జన సైనికులు చేస్తున్న సాయాన్ని ఆయన ఎంతగానో మెచ్చుకున్నారు వీరిని ఆదర్శంగా తీసుకుని మరింతమంది పేదలకు సహాయ సహకారాలు అందించడానికి మరింత మంది ముందుకు రావలసిందిగా ఆయన సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కనపర్తి వెంకన్న సమ్మెట చిన్ని, మునగాల మార్కండేయులు, కారుపర్తి మల్లి బాబు, పిచ్చుక విజయుడు, కటకం వెంకన్న, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## కోడూరులో ఎస్ఐ కె.చాణిక్య వాహనాలు తనిఖీ



**కోడూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలో ఎస్సై కే చాణక్య వారి సిబ్బందితో వాహనాలు తనిఖీ చేశారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై కే చాణిక్య హెచ్చరించారు. అంతే కాకుండా వాహనాలకు సంబంధించి సరైన రికార్డులు లేకపోయినా లైసెన్సు లేకపోయినా మైనర్లు వాహనాలు నడిపిన కఠిన చర్యలు తప్పవని ఎస్సై కే చాణిక్య తెలిపారు ఆదివారం కోడూరు అవనిగడ్డ ప్రధాన రహదారిలో వాహనాలు తనిఖీ చేస్తూ మైనర్లు వాహనాలను నడిపిన మద్యం సేవించి వాహనాలు నడిపిన ఎవర్నీ ఉపేక్షించేది లేదని ఎస్సై కె చాణిక్య హెచ్చరించారు.

# శాకంబరీ అలంకారములో శ్రీకొండలమ్మ అమ్మవారు

## 12 టన్నుల కూరగాయలు, ఆకుకూరలతో శాకంబరీ అలంకరణ







**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జూలై 06 :** వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ది:06.07.2025 ఆషాడమాసం సందర్భముగా అమ్మవార్లకు శాకాంబరి అలంకారం జరిగినది. ఆదివారం కూడా అగుట వలన భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తరించినారు. శ్రీ అమ్మవారికి మొత్తము షుమారు 12 టన్నుల వివిధ రకములైన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో 2 దేవాలయములు, ఆవరణ అంతయూ కూరగాయలు, పండ్లతో విశేషముగా శాకాంబరి అలంకారణ చేయుట జరిగినది. శ్రీ అమ్మవారిని సుమారు 30,000 పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. ఉచితంగా ఇచ్చిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయటమైనది. శ్రీ అమ్మవారిని దర్శించుకోనుటకు విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేయటమైనది. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ, వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారు. అని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

# పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం





**నందిగామ, జూలై 6, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం జులై ఆరో తారీఖున ఉచిత రాబిస్ వ్యాధి టీకాల కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు.అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ పెంపుడు జంతువులు ఆరోగ్యంగా ఉంటేనే మనుషులు కూడా ఆరోగ్యంగా ఉంటారని అదేవిధంగా మనుషులకు ఏ విధముగానయితే పోలియో మీజిల్స్, ఫాక్స్ రాకుండా టీకాలు వేస్తున్నారు అదేవిధంగా పశువులకు కూడా క్రమం తప్పకుండా పెంపుడు జంతువులకు టీకాలు ఇప్పించడం వల్ల మనుషులకు వచ్చు జబ్బులను నివారించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ డిడి మోజెస్ వెస్లీ మాట్లాడుతూ పశువులు, పెంపుడు జంతువుల నుండి మసూచి, గాలికుంట, ర్యాబిస్, యాంత్రాక్స్, క్షయ తామర వంటి వ్యాధులు సంక్రమిస్తాయి. ఆ సందర్భంలో ప్రజలు, వైద్యులు కలసి టీకాలు వేసి తగువిధంగా సంరక్షిస్తూ వ్యాధులు ప్రబలకుండా నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 46 కుక్కలకు, మూడు పిల్లలకు యాంటీ రాబిస్ వేశారు. ఈకార్యక్రమంలో బత్తుల వెంకట్రావు, శ్రీరామ పశు సంవర్ధక శాఖ డాక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గురజాడలో ఘనంగా విద్యారత్న అవార్డుల పంపిణి





**పమిడిముక్కల జూలై 6 మేజర్ న్యూస్ :** విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా, పమిడిముక్కల మండలంలోని గురజాడ గ్రామం లో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ రాష్ట్ర కో కన్వీనర్ జంపాన శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యు.ఎఫ్.ఆర్టీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన 19 మంది విద్యార్థులకు విద్యారత్న అవార్డుల పేరిట మెడల్స్, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేసి అభినంద న సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా యు.ఎఫ్.ఆర్టీఐ. నూతన కమిటీని ప్రకటించి నియామక పత్రాలను అందించారు. అదేవిధంగా సామా న్యులకు సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన పంచాయతీ కార్యదర్శి తాళ్లూరి వెంకట రమణను సన్మానంతో గౌరవించారు. సభకు బిగ్ టివి. పి.ఆర్.ఓ.కె. సాల్మన్ రాజు(విలేఖరి రాజు) సభాధ్యక్ష భాధ్యతలు నిర్వర్తిం చారు. ముఖ్య అతిథిగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కన్స్యూమర్ ఆర్గనైజేషన్ చైర్మన్ దాసరి ఇమ్మానియేలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అతిథులుగా ఉయ్యూరు చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, వైఎస్ఆర్సీపీ పంచాయితీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి జంపాన కొండలరావు, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.రాజ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, సమాచార హక్కు చట్టం సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రౌడీషీటర్‌లకు, సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాల మేరకు పోలీసు కమిషనరేట్ పరిదిలోని అన్నీ పోలీసు స్టేషన్ల, టాస్క్ ఫోర్స్ కార్యాలయంలలో ఆయా పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిదిలోని రౌడీషీటర్‌లకు, లా & ఆర్డర్, క్రైమ్ సస్పెక్ట్‌లకు, చెడునడత కలిగిన వ్యక్తులకు ఆదివారం వివిధ సమయాలలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకాకుండా గంజాయి, ఇతర మత్తు పదార్ధాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## శ్రీరాంపురంలో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటా



**రెడ్డిగూడెం, జులై 6, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు కూటమి ప్రభుత్వం అమలు చేసిన పధకాలు, ప్రజల నుండి వినతులు స్వీకరణ కార్యక్రమం మండల పరిధిలో గల శ్రీరాం పురం గ్రామంలో తెలుగు దేశం పార్టీ నాయకులు నాదెళ్ల చెన్నకేశవరావు( కేసి బాబు) అధ్యర్యంలో ఆదివారం ఎస్సీ కాలనిలో తొలిఅడుగు కార్యక్రమం 5 రోజు కొనసాగింది. సంవత్సర కాలం లో ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమలు,వృద్ధాప్య, వితంతు, గీత కార్మిక, డప్పు కళాకారుల పెన్షన్, తల్లికి వందనం, అన్న క్యాంటిన్ లు,అన్నదాత సుఖీభవ పథకం, ఉచితబస్సు,సీసీ రోడ్లు ఇంకా అనేకమైన కార్యక్రమాల గురించి కేసిబాబు ప్రజలకు వివరించారు. నియోజకవర్గం లో శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అభివృద్ధి నిత్య కృషివలుడు, అభివృద్ధి ప్రదాత. రెడ్డిగూడెం పార్టీ మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్ సూచనలు సలహాలతో 5 వ రోజు తొలి అడుగు కార్యక్రమం విజయవంతం అయిందని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు డేవిడ్, కార్యదర్శి పిచ్చియ్య, మాజీ సర్పంచ్ రాంబాబు, నీటి సంఘం సభ్యులు భాస్కరరావు, ప్రసాద్ ఐ టీడీపి కార్యదర్శి మల్లేశ్వరరావు, రామారావు,మరియు టీడీపీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా కనకదుర్గ అమ్మవారికి నైవేద్యములు సారె సమర్పణ



**నాగాయలంక జూలై 7 మేజర్ న్యూస్:** నాగాయలంక మండలం కృష్ణానది ఒడ్డున కొలువై ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలోతొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా నాగాయలంక గ్రామంలోని సబ్నేని వారి ఇలవేల్పు నబ్బినేనివారి బజారులో కొలువై ఉన్న యల్లారమ్మ తల్లి తలశిల వారి ఇలవేల్పు గంగానమ్మ తల్లిఆలయం వద్ద నుండి భక్తులు మత్తయిదువులు ఊరేగింపుగా పసుపు కుంకుమలను కృష్ణా నది ఒడ్డున ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారికి సమర్పించి పాడి పంటలు బిడ్డ పాపలు ప్రజలు అందరూ సుఖ సంతోషాలు ప్రసాదించమని అమ్మవారిని ప్రార్థించి ఉన్నారు కార్యక్రమము అయిన తరువాత వచ్చిన భక్తులకు విందు భోజనము ఏర్పాట్లు చేశారు.



## కృష్ణాజిల్లా బెస్ బాల్ పెడరేషన్ ఆధ్వర్యంలో సీనియర్స్ జూనియర్స్ క్రీడాకారుల సెలక్షన్లు

**నాగయలంక మేజర్ న్యూస్:** నాగాయలంక మండలం నాగాయలంక జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో కృష్ణాజిల్లా బెస్ బాల్ పెడరేషన్ ఆధ్వర్యంలో సీనియర్స్ జూనియర్స్ క్రీడాకారుల సెలక్షన్లు జరిగాయి. ఈరోజు సెలెక్టెడ్ అయిన క్రీడాకారులు ఈనెల 12,13, 14 వ తేదీల్లో అన్నమయ్య జిల్లా కదిరిలో రాష్ట్ర స్థాయి బేస్బాల్ పోటీలలో పాల్గొంటారని కృష్ణాజిల్లా బేస్బాల్ సెక్రెటరీ సరళ శ్రీనివాసరావు తెలియచేసినారు కార్యక్రమంలో 200 మంది క్రీడాకారులు పాల్గొంటారని క్రీడాకారులు ఎంపిక చేయుటకు ఫిజికల్ డైరెక్టర్ గాజుల లక్ష్మీ ప్రసాద్ సిహెచ్ సుబ్బారావు బడే వెంకటేశ్వరరావు బిపిఎల్ ప్రసాద్ కనక శ్రీకాంత్ రేపల్లె శ్రీధర్ సెలక్షన్ కమిటీ సభ్యులుగా క్రీడాకారులను ఎంపిక చేశారు.

## రేపు పామర్రులో వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం



**పామర్రు జులై 6 మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పామర్రు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం 8వ తేదీ మంగళవారం ఏర్పాటు చేసినట్లు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ తెలిపారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఎన్నికల సమయంలో బాబు షూరిటీ–భవిష్యత్ గ్యారెంటీ అని అబద్దపు బాండ్లతో, అమలుసాధ్యం కాని హామీలతో, ప్రజలను మోసం చేసిన విధానాన్ని ప్రజలకు తెలియచేసే కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. పామర్రు లోని ఆరేపల్లి కళ్యాణమండపములో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని పార్టీకి చెందిన అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, పార్టీ పదవులు పొందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీ శాకంబరీ దేవిగా నేడు శ్రీ తిరుపతమ్మ అమ్మవారు



**పెనుగంచిప్రోలు, జులై 6, మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలు పట్టణంలో వేంచేసియున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం తొలి ఏకాదశి పర్వదినం రోజున శ్రీ తిరుపతమ్మ అమ్మవారు శాకాంబరి అలంకరణతో దర్శనం ఇచ్చినారు. శ్రీ అమ్మవారి దేవాలయము మొత్తము పండ్లు ఆకుకూరలు కూరగాయలు అలంకరణతో అర్చకులు దేవాలయ సిబ్బంది శ్రీవారి సేవకులు గ్రామస్తులు సహాయ సహకారాలతో అలంకరింప చేయడం జరిగింది. భక్తులందరికీ అమ్మవారు నేడు శాకంబరీ దేవిగా దర్శనమిచ్చారు. శాకంబరీ అలంకరణకు అవసరమైన పండ్లు కూరగాయలు ఆకుకూరలు పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన కర్ల శేషు 15 క్వింటాలు,రెండు తెలుగు ఉభయ రాష్ట్రాల శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దీక్ష ప్రచార సమితి వారు 30 క్వింటాలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దీక్షా సమితి, భక్తులు 15 క్వింటాలు ముచనపల్లి భక్తులు అవసరమైన కరివేపాకు సమకూర్చినారు. అని ఆలయ ఈవో ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామ కమిటీల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిల సమావేశంలో పాల్గొన్న గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గూడూరు మండలం కప్పల దొడ్డి గ్రామంలో ఏర్పాటు చేసిన 27 గ్రామ కమిటీల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిల సమావేశంలో పెడన నియోజకవర్గ కమిటీల పరిశీలకులు, కృష్ణ జిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందుకు గాను గోపు సత్యనారాయణని పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, గూడూరు మండల పార్టీ అధ్యక్షులు పోతన స్వామి నాయుడు దృశ్యాలువతో సత్కరించి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కమిటీ పరిశీలకులు భాను ప్రకాష్, మండల ముఖ్య నాయకులు, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మొహరం సందర్భంగా చెస్ట్ బీటింగ్ చేసిన ముస్లింలు



**పమిడిముక్కల జులై 6 మేజర్ న్యూస్:** మొహర్రం సందర్భంగా మండల పరిధిలోని అలీనఖిపాలెం గదీర్ సొసైటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ముస్లిం గురువు మౌలానా సహిదాబేరి ప్రాణ త్యాగం, కర్బలా అమరవీరులను స్మరించుకోవడం మొహరం యొక్క ప్రత్యేకతలని సొసైటీ చైర్మన్ ఖాసిం అలీ తెలిపారు. రక్త తర్పణం చేయడం ద్వారా కర్బలా అమరవీరులకు స్మరించుకోవడంలో ప్రత్యేకత అని తెలిపారు ఈ సందర్భంగా ముస్లింలు చెస్ట్ బీటింగ్ చేసుకుని రక్తాన్ని చిందించారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఇర్షాద్ హుస్సేన్ మౌలానా షమీము హసన్ వైస్ చైర్మన్ షా జవాద్ అలీ, అధ్యక్షులు ఖాసీం అలీ, జనరల్ సెక్రెటరీ కాలేమే అబ్బాస్, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# హిందువుల పరిరక్షణకు ఆర్ఎస్ఎస్ కట్టుబడి ఉంది






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్ఎస్ఎస్ శాఖ మచిలీపట్నం నగర ఆర్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం మచిలీపట్నం వేడుక ఫంక్షన్ హాల్‌లో గురుపూజ మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా గూడూరు చెందిన ఆర్ఎస్ఎస్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ఏర్పడి వంద సంవత్సరాలు అయిందని క్రమం తప్పకుండా ప్రతి ఏడాది అన్ని శాఖలలో గురుపూజ మోహన్ జరుగుతున్నట్లు తెలియజేశారు. భారతదేశం వ్యాప్తంగా హిందువుల హక్కుల కోసం హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆర్ఎస్ఎస్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు హిందువులు మనోభావాన్ని దెబ్బతీసే విధంగా ఎవరు ప్రయత్నించినా సహించేది లేదని అన్నారు. ప్రతి హిందూ బంధువు ఇతర హిందువుల సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ విభాగంలో కాషాయ జెండాకు సుప్రీం స్థానమని ప్రతి ఒక్కరూ గురువుతో సమానంగా జెండాను గౌరవించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్ఎస్ఎస్ లో మచిలీపట్నానికి ప్రత్యేకమైన స్థానం ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఈ ముఖ్య అతిథిగా హాజరైన న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ 1925లో స్థాపించిన ఆర్ఎస్ఎస్ దేశ వ్యాప్తంగా విస్తరించి నిరంతరం సేవలందించడం అభినందనీయమన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏడాదికి జరిగే ఆరు పండగలలో గురుపూజ మహోత్సవం ఒకటని అన్నారు. ప్రతి ఒక్కరూ గురువులను గుర్తుపెట్టుకోవాలని, సమాజంలో గురువులకు ఎప్పుడు అగ్రస్థానమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి చెందిన ఆర్ఎస్ఎస్ నాయకులు కోనేరు బలరాం, పెడన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మచిలీపట్నం ఆర్ఎస్ఎస్ నాయకులు డాక్టర్ శ్రీహరి వేదికపై ఆసీనులయ్యారు. ఆదివారం కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ యొక్క ఆశయాలను తెలియజేసి గురుపూజ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి ధన్వంతరి ఆచార్య బాలాజీ విద్యాలయం కరస్పాండెంట్ కొమరగిరి చంద్రశేఖర్ డాక్టర్ ఉడత్తు శ్రీనివాస్ న్యాయవాదులు కూనపురెడ్డి శ్రీనివాస్ వడ్డీ జితేంద్ర, మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు పట్టణ టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా వెంకట సుబ్బారావు రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ గుప్తా కృష్ణవేణి ఐటిఐ కరస్పాండెంట్ కొత్తగుండు రమేష్ వేడుక ఫంక్షన్ హాల్ అధినేత ప్రసాద్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఆషాఢ సారె సమర్పణ





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో వేంచేసి ఉన్న ఉషా పద్మినీ సమేత సూర్యనారాయణ స్వామివారి ఆలయం ఆదివారం భక్తులతో కళకళలాడింది. ఆషాడ మాసం ప్రత్యేకతను పురస్కరించుకుని గ్రామస్తులు అమ్మవార్లకు ఆషాడ సారే సమర్పించుకున్నారు. గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మేళ తాళాల నడుమ ఆషాడ సారెను ఆలయానికి ఊరేగింపు గా తీసుకుని వచ్చారు. పసుపు కుంకుమ చీర సారెలతో భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవార్లకు అష్టోత్తర శతనామావళి అర్చన, కుంకుమ పూజలు నిర్వహించి సారె సమర్పించారు. ఆలయ అర్చకులు దీవి నరసింహ మూర్తి, ఆలయ సిద్ధాంతి పాకలపాటి రామచంద్రరావులు ప్రత్యేక పూజలు విశేష అర్చనలు నిర్వహించి అమ్మవార్ల ను విశేషంగా అలంకరించారు. ఆలయ ధర్మకర్త తుంగల వీర వసంతరావు దంపతులు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద దాదాపు వెయ్యి మంది భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేయగా భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ అన్న ప్రసాదాలు స్వీకరించారు.

# జంతువుల ద్వారా వచ్చే వ్యాధులపై అప్రమత్తం





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఆదివారం ప్రపంచ జునోసిస్ దినం సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ, పశుసంవర్ధక శాఖ, ఎన్టీఆర్ జిల్లా, జీవకారుణ్య సంస్థ, భవానీపురం, సాయి బాబా సత్సంగ సేవ సమితి వారి సంయుక్త నిర్వహణలో 563 వీధి కుక్కలకు, పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు చేయడం జరిగినది. కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటరు, భవానీపురం ఐరన్ యార్డులోని జీవకారుణ్య సంస్థ వద్ద ఈ కార్యక్రమాన్ని ఎన్. టి.ఆర్ జిల్లా సంయుక్త సంచాలకులు డా.హనుమంత రావు, 52,53 వ డివిజన్ కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వర రావు, మహ దేవు అప్పాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. హనుమంత రావు మాట్లాడుతూ పశు పక్ష్యాదుల నుండి మనుషులకు అలాగే మనుషుల నుండి జంతువులకు సహజంగా వ్యాప్తి చెందే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు లేదా సంక్రమిత వ్యాధులు అంటారు. మనకు ఎంతో ఇష్టమైన కుక్కల నుండి రేబిస్ వ్యాధి, లెప్టోస్పైరోసిస్, పాడి పశువుల నుండి క్షయ, బ్లూ సెల్లోసిస్, గొర్రె, మేకల నుండి ఆంత్రాక్స్, కోళ్ల నుండి వచ్చే బర్డ్ ఫ్లూ వ్యాధి మొదలగునవి జూనోటిక్ వ్యాధులలో ముఖ్యమైనవి. జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే ప్రాణాంతక వ్యాధులైన ర్యాబిస్, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్ వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏ.ఎం.హెచ్.ఓ 3 డా. గోపాల్ నాయక్ సూచించారు. ర్యాబిస్ వ్యాక్సిన్ మొట్ట మొదటిగా 1885లో జులై 6న లూయిస్ పాశ్చర్ సైంటిస్ట్ మనుషుల్లో తొమ్మిదేళ్ల బాలుడిపై ప్రయోగించి ఘన విజయం సాధించారని, డా. వెంకటేశ్వర రావు, సహాయ సంచాలకులు తెలియచేశారు. ఆంత్రాక్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. అనంతరం పెంపుడు కుక్కలకు వ్యాధి నివారణ టీకాలను వేశారు. 52 వ డివిజన్ కార్పొరేటర్, ఉమ్మడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా వీధి కుక్కల పట్ల ఎలా వ్యవహరించాలో, ర్యాబిస్ పై అవగాహనా పెంచుకోవడం తెలుగులో అందరికి తెలియచేసే విధంగా విజయవాడ నగరపాలక సంస్థ వారు తయారు చేసిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.హెచ్.ఓ 1 డా. అన్నపూర్ణ,నవోదయ వెట్ సొసైటీ వెటర్నరీ డాక్టర్లు డా.గంగా భవాని, డా.రామచంద్రా రెడ్డి, డిటి.సాయి కృష్ణ డా. రవి కాంత్,డా. లక్ష్మీ, 53 వ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్, జి.శ్రీనివాస్, సాయి బాబా సత్సంగ సేవ సమితి తరపున మేకా.కృష్ణ శేఖర్, జీవకారుణ్య సంస్థ, భవానీపురం చైర్మన్, మురాల.వెంకటేశ్వర రావు, వి.ఏ. ఎస్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.బి.సోమ శేఖర్ రెడ్డి తెలిపారు.

## సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**మీకోసం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఈ నెల 7వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక –మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక– మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## విద్యా ప్రమాణాల పెంపునకు చర్యలు తీసుకోండి



**ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు విద్యా సంవత్సరం ఆరంభం నుండి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్ది బాబు రాజేంద్రప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహించిన భేటీలో ప్రాథమిక పాఠశాలలో కనీస సామర్థ్యాలు పెంపునకు ముఖ్యంగా తెలుగు,ఇంగ్లీష్, లెక్కలు సబ్జెక్టుల్లో ప్రమాణాల పెంపునకు విద్యా సంవత్సరం ప్రారంభం నుండి చర్యలు తీసుకోవాలని అన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులలో విద్యాపరంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఉపాధ్యాయులకు, మెరిట్ విద్యార్థులకు దత్తత చేయటం ద్వారా వారి పైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరించవచ్చని చెప్పారు. ఇప్పటి నుంచే వారి తల్లిదండ్రులతో సమావేశాలు తరచుగా ఏర్పాటు చేయడం వల్ల తల్లిదండ్రులకు వారి యొక్క ప్రగతిని ఎప్పటికప్పుడు తెలియజేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు మార్పుల సాధనలో కీలకమైన చేతి వ్రాత మెరుగుపరుచుకోవడానికి పాఠశాలల్లో తగిన సూచనలు నిరంతరం ఇచ్చే ప్రణాళిక ఉండాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో రిటైరవుతున్న ఉపాధ్యాయుల స్థానంలో ఆయా సబ్జెక్టులు బోధించడానికి తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని కోరారు. పరీక్షల కోణంలో మినిమం స్టడీ మెటీరియల్ వెనుకబడిన విద్యార్థులకు అందించి ఇప్పటి నుండే సంసిద్ధం చేయవలసిన అవసరం ఉందన్నారు. విద్యార్థులను వారి సామర్థ్యాలకు అనుగుణంగా గ్రూపులుగా విభజించి పీర్ లెర్నింగ్‌ను ప్రోత్సహించాలని కోరారు. ఈ సూచనలను పరిశీలించి సానుకూలమైన నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు రాజేంద్రప్రసాద్ చెప్పారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, ఏ.కొండూరు, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999